విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

TITLE Code TEL TEL12230
మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల   శుక్రవారం 13 సెప్టెంబర్ 2024   పేజీలు : 4 వేల : 2.00

## మహిళలకు రేవంత్ సర్కార్ శుభవార్త




**మన వార్త** తెలంగాణలో కొలువుదీరిన రేవంత్ రెడ్డి సర్కారు కీలక నిర్ణయాలతో ప్రజల మెప్పు పొందుతోంది. ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజులకే.. ఆరు గ్యారెంటీల్లో రెండు గ్యారెంటీలను ప్రారంభించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ తర్వాత ఒక్కొక్క గ్యారంటీ ప్రారంభించుకుంటూ వస్తోంది.ఇదిలా ఉంటే తాజాగా తెలంగాణ ప్రభుత్వం మహిళలకు శుభవార్త చెప్పింది. పొదుపు సంఘాల మహిళలకు ఎలక్ట్రిక్ ఆటోలు పంపిణీ చేయాలనీ ప్రభుత్వం ఆలోచిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ మేరకు నిన్న జనగామ జిల్లా పాలకుర్తిలో ఓ మహిళకు ఎలక్ట్రిక్ ఆటోను పంపిణీ చేశారు. పొదుపు సంఘంలో ఉన్న మహిళకు లేదా ఆమె కుటుంబం లో లైసెన్స్ ఉన్న వ్యక్తికి ఈ ఎలక్ట్రిక్ ఆటోను ఇస్తారు. అయితే ప్రభుత్వం స్త్రీనిధి రుణం నుంచి ఈ ఎలక్ట్రిక్ వాహనాన్ని కొనుగోలు చేసి ఇస్తారు. ఈ రుణాన్ని వడ్డీతో సహా చెల్లించాల్సి ఉంటుంది. కాగా ఈ ఆటోలకు ఛార్జింగ్ పాయింట్ల కోసం ప్రభుత్వ అధికారులు అధ్యయనం చేస్తున్నారు.

## సెప్టెంబర్ 17న
## తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం




**మన వార్త** తెలంగాణాలో సెప్టెంబర్ 17ను 'తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం'గా నిర్వహించాలని రాష్ట్ర సర్కార్ నిర్ణయించింది. ఈ మేరకు బుధవారం సీఎస్ శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు.సెప్టెంబర్ 17న తెలంగాణలోని అన్ని జిల్లా కేంద్రాల్లో జాతీయ జెండాలు ఆవిష్కరించాలని ప్రభుత్వం ఆదేశించింది. హైదరాబాద్?లో నిర్వహించే కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొంటారు. జిల్లా కేంద్రాల్లో జెండా ఆవిష్కరణ చేసే ప్రజాప్రతినిధుల పేర్లను ప్రభుత్వం ఖరారు చేసింది.గత బీఆర్ఎస్ ప్రభుత్వం సెప్టెంబర్ 17ను తెలంగాణ విలీన దినోత్సవంగా ప్రకటించింది. 2022, 2023లో కేంద్ర ప్రభుత్వం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ వేదికగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుక నిర్వహిస్తున్నది. రెండు సార్లు ముఖ్య అతిథిగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా హాజరయ్యారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం "తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం"గా ప్రకటించింది.

## కమ్యూనిస్టు పార్టీలో తీవ్ర విషాదం




**మన వార్త** కమ్యూనిస్టు పార్టీలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ రాజ్యసభ సభ్యుడు సీతారాం ఏచూరి 72 కన్నుమూశారు. గతకొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఢిల్లీ ఎయిమ్స్ లో చేరి చికిత్స తీసుకున్నారు. గురువారం మధ్యాహ్నం పరిస్థితి విషమించి తుదిశ్వాస విడిచారు. ఆయన మృతితో కేవలం కమ్యూనిస్టు పార్టీ శ్రేణుల్లోనే కాకుండా దేశ రాజకీయాల్లో విషాదం నెలకొంది. కాగా, 1952లో చెన్నైలో జన్మించిన సీతారాం ఏచూరి.. 1975లో తొలిసారి కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వం తీసుకున్నారు.ఆయన పూర్తిపేరు ఏచూరి సీతారామారావు. పదో తరగతి వరకు హైదరాబాద్‌లో చదువుకున్న ఆయన జేఎన్‌యూ విద్యార్థి నాయకుడిగా మూడుసార్లు ఎన్నికయ్యారు. 1985లో కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యారు. 1999లో పొలిట్‌బ్యూరోలో చోటుదక్కించుకున్నారు. 2005లో తొలిసారి బెంగాల్ నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యారు. మూడుసార్లు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు.

# ఎమ్మెల్యే ఇంటిపై దాడి జరగడంపై
## మాజీ మంత్రి హరీశ్ రావు ఆగ్రహం




**మన వార్త** హైదరాబాద్ నగరంలో పట్టపగలు ఎమ్మెల్యే ఇంటిపై దాడి జరిగిందని మాజీ మంత్రి హరీశ్ రావు ఆగ్రహ వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటి వద్ద ఆయన మీడియాతో మాట్లాడుతూ మా కార్యకర్తలను గృహ నిర్బంధం, అరెస్టులు చేసి పైలెట్, ఎస్కార్ట్ ఇచ్చి మా ఎమ్మెల్యే ఇంటిపై కాంగ్రెస్ వాళ్ళను దాడికి పంపారని అన్నారు. సిద్దిపేటలో నా క్యాంపు కార్యాలయంపై దాడి జరిగింది. ఖమ్మంలో వరద భాధితుల పరామర్శకు వెళ్తే మాపై దాడి చేశారని అసహనం వ్యక్తం చేశారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నానని చెప్పింది గాంధీ కాదా..? అని ప్రశ్నించారు. మా ఎమ్మెల్యేను హౌస్ అరెస్టు చేసి పోలీసులు ఏం చేస్తున్నారని మండిపడ్డారు. కౌశిక్ రెడ్డిపై దాడి రేవంత్ రెడ్డి చేయించారని ఆరోపించారు. ఏసీపీ, సీఐను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.కేసీఆర్ హైదరాబాద్ నగరంలో శాంతిభద్రతలు కాపాడారు. పెట్టుబడులు స్వర్గధామంగా హైదరాబాద్ ను కేసీఆర్ చేశారు. కాంగ్రెస్ వచ్చాక రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపు తప్పాయన్నారు. హైదరాబాద్ ప్రతిష్ట దెబ్బతింటుందన్నారు. హైదరాబాద్ నగరంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం కుదేలయ్యిందన్నారు. ఇది రేవంత్ రెడ్డి వైఫల్యం.. రాష్ట్రాన్ని రేవంత్ రెడ్డి ఏం చేయదలుచుకున్నారని ప్రశ్నించారు. రాష్ట్రంలో తొమ్మిది కమ్యూనల్ ఘటనలు చోటుచేసుకున్నాయి. తొమ్మిది నెలల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అప్రతిష్టపాలు అయ్యింది.. మా సహనాన్ని చేతగానితనంగా భావించవద్దని హెచ్చరించారు.మాకు తెలంగాణ ప్రజలు,హైదరాబాద్ ముఖ్యం అన్నారు. పాడి కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి విషయంలో స్పీకర్ స్పందించాలని కోరారు. కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. మాటల్లో ప్రజా పాలన.. రాహుల్ గాంధీ చేతుల్లో రాజ్యాంగం.. కాంగ్రెస్ రాజ్యాంగ పరిరక్షణ అంటే ఇదేనా రాహుల్ గాంధీ.. రేవంత్ రెడ్డిని రాహుల్ గాంధీ మందలిస్తారా లేదా చెప్పాలి.. రాహుల్ గాంధీకి రాజ్యాంగంపై నమ్మకం ఉంటే పార్టీ మారిన ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించు అని సవాల్ విసిరారు. కాంగ్రెస్ దోపిడీ, మోసాలు, ఆరు గ్యారెంటీల గారడీని దేశం మొత్తం వివరిస్తామన్నారు. దాడిపై సైబరాబాద్ సీపీకి కౌశిక్ రెడ్డి ఫిర్యాదు చేస్తారన్నారు.

## తెలంగాణ భవన్ ముందు కాంగ్రెస్ పార్టీ మహిళా శ్రేణులు ఆందోళన



**మన వార్త** తెలంగాణ భవన్ ముట్టడికి కాంగ్రెస్ శ్రేణులు పిలుపునిచ్చారు. దీంతో.. తెలంగాణ భవన్ ముందు కాంగ్రెస్ పార్టీ మహిళా శ్రేణులు ఆందోళన చేపట్టారు. ఆందోళన నేపథ్యంలో తెలంగాణ భవన్ ముందు భారీగా పోలీసులు మోహరించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి వ్యతిరేకంగా మహిళలు ఆందోళన చేస్తున్నారు. దీంతో.. తెలంగాణ భవన్ ముందు ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. కౌశిక్ రెడ్డి వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని టీపీసీసీ మహిళ నేతలు ఆరోపిస్తున్నారు. కేటీఆర్ లాంటి వల్లనే వదలేదు.. క్షమాపణ చెప్పాలని వారు కోరుతున్నారు. మహిళలపై అసభ్యకరంగా మాట్లాడాడు.. పాడి కౌశిక్ రెడ్డిపై వెంటనే చర్యలు తీసుకోవాలని టీపీసీసీ మహిళ నేతలు డిమాండ్ చేస్తున్నారు. కౌశిక్ రెడ్డికి వ్యతిరేకంగా ఫ్లెక్సీలతో కాంగ్రెస్ మహిళా శ్రేణులు ఆందోళనకు దిగారు. ఈ క్రమంలో కౌశిక్ రెడ్డి ఫోటోలు దగ్ధం చేశారు కాంగ్రెస్ పార్టీ మహిళా శ్రేణులు.

## భద్రాచలం నుండి పర్ణశాలకు రాకపోకలు బంద్



**మన వార్త** భద్రాచలం వద్ద గోదావరిలో వరద పరవళ్లు తొక్కుతోంది.ఇక్కడి నుంచి ములుగు జిల్లా వాజేడు, వెంకటాపురం వెళ్లే ప్రధాన మార్గం పలు చోట్ల వరదనీటితో మునిగింది. భద్రాచలం నుంచి దుమ్ముగూడెం మండలం పర్ణశాలకు రాకపోకలు నిలిచిపోయాయి. భద్రాచలం నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం, చింతూరు, వరరామచంద్రాపురం మండలాలకు రాకపోకలు బంద్ అయ్యాయి. ఏపీలోని ఎటపాక మండలంలో రాయనపేట వద్ద రోడ్లు మునిగిపోవడంతో ఛత్తీస్‌గఢ్, ఒడిశాకు వెళ్లే వాహనాలు సైతం నిలిచిపోయాయి.భద్రాచలం వద్ద మంగళవారం రాత్రి 49.5 అడుగుల నీటిమట్టం నమోదు కాగా బుధవారం ఉదయం 10 గంటలకు 50.3 అడుగులకు పెరిగింది. తర్వాత నిదానంగా తగ్గుముఖం పట్టింది. ఎగువన గోదావరిలో కలిసే ఇంద్రావతి కొంత శాంతించి.రాత్రి 8 గంటలకు 47.8 అడుగులకు నీటిమట్టం తగ్గడంతో రెండో ప్రమాద హెచ్చరికను ఉపసంహరించారు. 43 అడుగుల కంటే తగ్గితే మొదటి హెచ్చరికను కూడా ఎత్తివేస్తారు. బుధవారం సాయంత్రం వరకు హెచ్చరిక స్థాయి వరద అమల్లో ఉండడంతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాలతో లోతట్టు ప్రాంతాల్లో విధులు నిర్వహించే అధికారులను కలెక్టర్ జితేశ్ వి పాటిల్ అప్రమత్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజలు వాగులు దాటే ప్రయత్నం చేయవద్దని ప్రచారం చేశారు.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

## హెల్త్ కార్డుల పంపిణీపై ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ రివ్యూ




**మన వార్త** స్టేట్ హెల్త్ ప్రొఫైల్ తయారీ, హెల్త్ కార్డుల పంపిణీపై ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ రివ్యూ చేశారు. సెక్రటేరియట్‌లో బుధవారం జరిగిన ఈ సమావేశంలో హెల్త్ సెక్రటరీ క్రిస్టినా, ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ కర్ణన్, డీఎంఈ వాణి, వీవీపీ కమిషనర్ అజయ్‌కుమార్, వివిధ ప్రైవేటు హాస్పిటళ్ల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, హెల్త్ ప్రొఫైల్, హెల్త్ కార్డులు ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలన్నారు. సకాలంలో మెరుగైన వైద్యం అందించేందుకు హెల్త్ ప్రొఫైల్‌లో ఉన్న సమాచారం సాయపడాలన్నారు. ప్రజలను భయపెట్టేలా, వారికి ఇబ్బంది కలిగేలా సమాచార సేకరణ ఉండకూడదని, వారికి హెల్త్ ప్రొఫైల్ అవసరాన్ని వివరించి, వారి కన్సెంట్‌తోనే సమాచార సేకరణ జరిగేలా కార్యాచరణ ఉండాలన్నారు.గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని, ఈసారి ప్రతిపాదనలను రెడీ చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. తొలుత ప్రజల వద్ద పేరు, అడ్రస్, పుట్టిన తేదీ, ఏదైనా ఐడీ కార్డు నంబర్, ఫోన్ నంబర్, వృత్తి వంటి సాధారణ వివరాలను సేకరించి వాటితో హెల్త్ కార్డులు తయారు చేయాలని సూచించారు. యూనిక్ నంబర్, ఫొటో, బార్ కోడ్‌తో ఈ కార్డులు ఉండాలన్నారు. ఆ తర్వాత వ్యక్తి బరువు, ఎత్తు, వృత్తి, బ్లడ్ గ్రూప్, బీపీ, షుగర్, గతంలో చేయించుకున్న ఆపరేషన్లు, కంటి సమస్యలు, దంత సమస్యలు, ఈఎన్‌టీ సమస్యలు, గతం తాలుకు అనారోగ్య సమస్యలు, మద్యం, స్మోకింగ్, టొబాకో, తదితర అనారోగ్య కారక అలవాట్ల సమాచారాన్ని సేకరించి, ఆ వివరాలను హెల్త్ కార్డుల్లో నిక్షిప్తం చేయాలని సూచించారు.వీలైనంత త్వరగా హెల్త్ ప్రొఫైల్ పూర్తి చేసేందుకు కార్యాచరణ రూపొందించాలని కమిషనర్ కర్ణన్‌కు సూచించారు. ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, ల్యాబ్ టెక్నీషియన్లు, డాక్టర్లతో బృందాలను ఏర్పాటు చేయాలన్నారు. దవాఖాన్లలో వైద్య సేవలకు ఆటంకం కలగకుండా హెల్త్ ప్రొఫైల్ తయారీ కార్యాచరణ ఉండాలన్నారు.

## ఓపెన్ జిమ్ కు నిధులు మంజూరు పట్ల స్పోర్ట్స్ క్లబ్ సభ్యుల హర్షం



**-బినిధుల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు సన్మానం.**

**-చందుర్తిలో మినీ స్టేడియం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం**

**వేములవాడ సెప్టెంబర్ 12 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**

చందుర్తి మండల కేంద్రానికి ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలతో ఓపెన్ జిమ్ కు నిధులు మంజూరు చేసినందుకు చందుర్తి స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.చందుర్తి స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ అజ్జు భాయ్ ఆధ్వర్యంలో క్రీడాకారులతో కలిసి గురువారం... వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలిసి నిధులు మంజూరు చేసినందుకుగాను శాలువతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే చందుర్తి మండల హెడ్ క్వార్టర్లో మినీ స్టేడియం ఏర్పాటుకు కృషి చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రభుత్వం క్రీడల్లో ప్రోత్సహించాలని ,క్రీడలకు ప్రభుత్వం పెద్ద పీట వేయాలని చందుర్తి స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ కోరారు. మినీ స్టేడియం ఏర్పాటుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు మహమ్మద్ జాకీర్, మహమ్మద్ అహ్మద్ పాషా, పిట్టల బాబు, నక్క యాకూబ్ ,వెంకటేష్,సుభాష్, హరిబాబు, రాంబాబు, పులి నరేష్, డిశి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిలో కోళ్ల ఫారం నిర్వహిస్తున్న వ్యక్తి కోళ్ల ఎరువు తొలగింపు



**-కోళ్ల ఎరువు తొలగింపు...**

**శంకరపట్నం,సెప్టెంబర్ 12(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

శంకరపట్నం మండలంలోని మొలంగూర్ గ్రామంలో డిబిఎం 13 కాలువ పక్కన ప్రభుత్వ భూమిలో కోళ్ల ఫారం నిర్వహిస్తున్న ఓ వ్యక్తి కోళ్ల ఎరువు కుప్పలు పోస్తున్నాడని గ్రామస్తులు తెలుపగా నిన్న అనగా గురువారం 'ప్రభుత్వ భూమిలో కోళ్ల ఎరువు' అనే శీర్షికన మనవార్త దినపత్రికలో వార్త కథనం ప్రచురితం చేసింది వార్త కథనానికి గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎలగందుల శ్రీనివాస్ వెంటనే స్పందించి కోళ్ల ఫారం నిర్వాహకునితో గురువారమే కోళ్ల ఎరువును తొలగించారు. ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించిన మనవార్త దినపత్రికను గ్రామస్తులు అభినందించారు.

## సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి కన్నుమూత



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 12( మన వార్త ప్రతినిధి )**

1947 లో స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాలో చేరిక. 1977 78లో మూడుసార్లు జేఎన్యూ అధ్యక్షుడిగా ఎన్నిక 1978 ఎస్ఎఫ్ఐ అఖిలభారత జాయింట్ సెక్రటరీగా ఎన్నిక. సిపిఐ ఎం కేంద్ర కమిటీకి ఎన్నిక 2005లో బెంగాల్ నుంచి రాజ్యసభ ఎన్నిక 2017 18 22లో సి.పి.ఐ.ఎం జనరల్ సెక్రెటరీగా నిగా ఎన్నిక సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి( 72) కన్నుమూశారు ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్తో గత నెల 19 నుంచి ఢిల్లీలోని ఎయిమ్స్ లో చికిత్స పొందుతున్న ఆయన తుది శ్వాస విడిచారు దీంతో కమ్యూనిస్టు వర్గాల్లో తీవ్ర విషాదం నెలకొంది 1992 నుంచి ఆయన పార్టీ పొలిటి బ్యూరో సభ్యునిగా ఉన్నారు 2005 నుంచి 2017 వరకు రాజ్యసభ ఎంపీగా పనిచేశారు

## ట్రాఫిక్ కిట్లని పంపిణీ చేసిన జిల్లా ఎస్పీ డి జానకి ఐపీఎస్



**మహబూబ్ నగర్. సెప్టెంబర్ 12. (మన వార్త ప్రతినిధి )**

ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ని సందర్శించిన జిల్లా ఎస్పీ డి జానకి ఐపీఎస్. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ట్రాఫిక్ నియంత్రణ వల్ల ఆక్సిడెంట్స్ కాకుండా పరోక్షంగా ప్రజల ప్రాణాలను కాపాడిన వారౌతారని ట్రాఫిక్ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడారు, సిబ్బంది అందరూ సమిష్టిగా కృషిచేయాలని పలు సూచనలు జారీ చేశారు, అనంతరం ట్రాఫిక్ సిబ్బందికి ట్రాఫిక్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి వెంకటేశ్వర్లు, వర్టికల్ డిఎస్పి సుదర్శన్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ భగవంత రెడ్డి, ట్రాఫిక్ ఎస్ఐ శంషుద్దీన్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## BJYM పాలమూరు జిల్లా నూతన కమిటీ ఎన్నిక..




**మహబూబ్ నగర్. సెప్టెంబర్ 12.(మన వార్త ప్రతినిధి ).** పార్టీ జిల్లా కార్యాలయంలో. జిల్లా అధ్యక్షులు పల్లె తిరుపతి ఆధ్వర్యంలో. పాలమూరు జిల్లా నూతన కమిటీని నియమించారు .ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా %దీజీ% జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి . జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట కిరణ్ కుమార్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నవీన్ రెడ్డి పాల్గొని నూతనంగా ఎన్నికైన జిల్లా కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందజేసి వారిని సన్మానించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది..ఈ కార్యక్రమంలో పాల్గొన్న రూరల్ మండల అధ్యక్షుడు రాజు గౌడ్,హన్వాడ మండల నాయకులు రఘు రామ్ గౌడ్,%బూ% మోర్చా అధ్యక్షుడు గోవింద్ నాయక్,దేవరకద్ర మండల అధ్యక్షుడు కృష్ణం రాజు తదితరులు పాల్గొన్నారు..

## హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం పేరుతో గత సంవత్సర కాలం నుండి కాలయాపన



**గంభరావుపేట సెప్టెంబర్ 12నవార్త ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం మాట్లాడుతూ ఇంత నిర్లక్ష్యం పాత ఉమ్మడి -కరీంనగర్-సిద్దిపేట-సిరిసిల్ల-కామారెడ్డి కొత్త జిల్లాలను కలుపుతూ ఉన్న రహదారి గంభీరావుపేట మండల కేంద్రానికి ప్రధాన రహదారి పై ఉన్న లింగన్నపేట-గంభీరావుపేట వాగు నిర్మాణ నిర్లక్ష్యం వల్ల గంభీరావుపేట మండల కేంద్ర ప్రజలకు పెను శాపంగా మారింది.కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలుక ఊడినట్లుగా.ఉన్న రోడ్డును తీసివేసి హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం పేరుతో గత సంవత్సర కాలం నుండి కాలయాపన చేస్తూ అధికారులు నిర్లక్ష్యం చేయడం వల్ల ఈరోజు గంభీరావుపేట మండల కేంద్ర ప్రజలకు పెను శాపంగా మారడం జరిగింది. అసలే అభివృద్ధిలో అంతంత మాత్రంగా ఉన్న గంభీరావుపేట మండల కేంద్రం ఈ రహదారి పై కల్వర్టు నిర్మాణంలో భాగంగా పోసిన తాత్కాలిక మట్టి రోడ్డు పూర్తిగా కొట్టుకోవడం వల్ల పూర్తిగా కొన్ని నెలలపాటు రహదారి మూతపడే అవకాశం ఉంది.దీనితో హైదరాబాద్ వెళ్లాలనుకుంటున్న మండల కేంద్ర ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురై, మండల కేంద్రమైన గంభీరావుపేట ఇంకా వెనుకబడే అవకాశం ఉంది. ఇక గంభీరావుపేట మండల కేంద్రం మీదుగా వెళ్లే సిద్దిపేట డిపో బస్సులు అధిక లాభాలతో నడవడం జరిగింది. కానీ ఎప్పుడైతే బ్రిడ్జి కొట్టుకుపోయిందో కొన్ని బస్సులను కూడా డిపో అధికారులు నిలిపివేయడం జరిగింది.లాభాలు వచ్చినప్పుడు అర్జించుకున్నారు కానీ ప్రజలు కష్ట సమయాల్లో ఉన్నప్పుడు బస్సులు సమయానికి నడపకపోవడం బాధాకరం? పదిహేను వేల జనాభా ఉన్న గంభీరావుపేట మండల కేంద్రం ప్రతిరోజు వందల మంది ప్రయాణికులు ఇతర ప్రాంతాలకు వెళ్లి వస్తుంటారు.

## తెలంగాణ ఉద్యమకారులకు ఇండ్ల స్థలాలు ఇప్పించాలని తహసిల్దార్‌కు వినతి



**శంకరపట్నం,సెప్టెంబర్ 12(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

శంకరపట్నం మండలం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో గురువారం రోజున తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో తహసిల్దార్ బత్తుల భాస్కర్ కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎన్నికల మేనిఫెస్టోలో ప్రభుత్వం ప్రకటించినటువంటి తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలాలను త్వరగా అమలుచేయాలని కోరుతూ తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవాన్ని ప్రతిబింబించే విధంగా ఉద్యమకారులను ఆదుకోవాలని ఈ సందర్భంగా ఉద్యమకారులు కోరారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా ఉద్యమకారుల ఫోరం చైర్మన్ కనకం కుమారస్వామి, శంకరపట్నం మండలాధ్యక్షులు దేవునూరి అంకుస్, ఉద్యమకారులు ఓడ్నాల శ్రీనివాస్,రాచమల్ల శ్రీనివాస్, గోపి మల్లేశం,అంతం కృష్ణారెడ్డి, చెరుకు వెంకటేశం,అల్వాల గోపి,మల్లేశం, ఓదెల సాగర్, తాటిపల్లి శంకర్, కనకం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరం పై టాస్క్ ఫోర్స్ గజ్వేల్ పోలీసుల దాడి



**గజ్వేల్ సెప్టెంబర్ 12(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

5 గురు వ్యక్తులు అరెస్ట్,5 వేల నగదు,5 ఫోన్లు రికవరీచట్ట వ్యతిరేకమైన కార్యకర్తలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని సిద్దిపేట ట్రాన్స్పోర్ట్ పోలీసులు హెచ్చరించారు. గురువారం గజ్వేల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సంగుపల్లి గ్రామ శివారులో ఉన్న కుర్మ సంఘం బిల్డింగులో కొంతమంది వ్యక్తులు కలసి పేకాట ఆడుతున్న వారిని అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నమ్మదగిన సమాచారం తో సంగుపల్లి పేకాట స్థావరంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, గజ్వేల్ పోలీసులు సంయుక్తంగా వెళ్లి రైడ్ చేసి పట్టుకున్నామన్నారు.వారి వద్ద నుండి రూ. 5వేల100 నగదు, 05 మొబైల్ ఫోన్లు, స్వాధీనం చేసుకున్నమన్నారు. పేకాట ఆడిన వారిలో సంగుపల్లి గ్రామానికి చెందిన బక్కోళ్ల కుమార్,గజ్జల మల్లేష్,బక్కోళ్ల రమేష్, ఎర్రబెరి ముత్యాలు, పెద్దాపుల్ల ప్రశాంత్ ఉన్నారన్నారు.గ్రామాలలు, పట్టణాలు ఫామ్ హౌస్, ఇళ్ళల్లో పేకాట, బహిరంగ ప్రదేశంలో జూదం మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే టాస్కోర్స్ పోలీసులకు తెలపాలన్నారు. వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్, గజ్వేల్ పోలీసులు, తదితరులు ఉన్నారు.

## ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో పూజలు



**గంభీరావుపేట,సెప్టెంబర్12 మన వార్త ప్రతినిధి**

గంభీరావుపేట మండల కేంద్రంలో గురువారం రోజునఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వినాయక మండపం వద్ద ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పురోహితుడు సుధాకర్ శర్మ, ఆర్యవైశ్య మహిళల తో గౌరీదేవి పూజలు చేపిచ్చారు. అనంతరం అన్న ప్రసాద వితరణ చేశారు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అన్న ప్రసాద%శీ% స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

## మిత్ర యూత్ అసోసియేషన్ వారు వృద్ధశ్రమంలో అన్నదానం



**-వృద్ధశ్రమంలో అన్నదానం...**

**గంభీరావుపేటసెప్టెంబర్ 12మన వార్త ప్రతినిధి**

,గంభీరావుపేట కేంద్రం లోని మా అనాధ వృద్ధశ్రమంలో అన్నదానం ( మధ్యాహ్నం - రాత్రి వేళకు ) నిర్వహించారు. ఈ కార్యక్రమంలోముచ్చర్ల గ్రామంలో నుండి అవునూరి రమేష్, అశోక్, భాను, మిత్ర అసోసియేషన్ సభ్యులు,మా అనాధ వృద్ధాశ్రమ నిర్వాహకులు మల్లుగారి నర్సాగౌడ్, వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీయం గ్రీన్ హోమ్స్ అపార్ట్మెంట్ లో గణపయ్య మండపం వద్ద ప్రత్యేక పూజలు



**కరీంనగర్, సెప్టెంబర్12( మన వార్త ప్రతినిధి )**

కరీంనగర్ పట్టణంలోని శ్రీ శ్రీయం గ్రీన్ హోమ్స్ అపార్ట్మెంట్ కట్టరాపూర్ లో అపార్ట్మెంట్ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాధుని మండపం వద్ద ప్రతిరోజు పురోహితుల ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహిస్తున్నారు. అదేవిధంగా విగ్నేశ్వర నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా ఆరవ రోజు పూజా కార్యక్రమంలో శ్రీ శ్రీయం గ్రీన్ హోమ్స్ అపార్ట్మెంట్ సెక్రటరీ మురికి శివ నారాయణ,లావణ్య దంపతులు పూజా కార్యక్రమంలో వినాయకుడికి భక్తిశ్రద్ధలతో పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ చేపూరి వేణుగోపాల్, వర్కింగ్ ప్రెసిడెంట్ సీతారాం రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ అచ్యుత్ రెడ్డి, క్యాషియర్ మల్లేశం, కమిటీ చైర్మన్ గంగాధర్గారు, వైస్ చైర్మన్ శ్రీధర్, వేణుగోపాల్ మరియు అపార్ట్మెంట్ సభ్యులు, అపార్ట్మెంట్ మహిళలు పిల్లలు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు

## సత్తుపల్లిలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందించిన ఎమ్మెల్యే...



**సత్తుపల్లి, సెప్టెంబర్ 12( మన వార్త ప్రతినిధి)** సత్తుపల్లి ఎంఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ఖమ్మం జిల్లా పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి సహకారం తో సత్తుపల్లి నియోజకవర్గం లో ని సత్తుపల్లి మండలం - 08,వేంసూరు మండలం - 01,పెనుబల్లి మండలం - 04,కల్లూరు మండలం - 04 మరియు తల్లాడ మండలం - 15 మొత్తం 32 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు 7,43,000 రూపాయలు విలువ గల చెక్కులు లబ్ధిదారులకు అందించిన సత్తుపల్లి నియోజకవర్గం ఎంమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ . ఈ కార్యక్రమం లో సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## త్రుటిలో తప్పిన భారీ ప్రమాదం



**జహీరాబాద్, సెప్టెంబర్ 12 ( మన వార్త ప్రతినిది టి అశోక్ కుమార్):** జహీరాబాద్ పట్టణంలో త్రుటిలో భారీ వాహన ప్రమాదం తప్పింది. జహీరాబాద్ పట్టణ జాతీయ రహదారి 65 నుండి రాంనగర్, తాండూర్ వైపు రైల్వే ట్రాక్ పై ఉన్న ఫ్లైఓవర్ బ్రిడ్జి పై ఓ ప్రవేటు పరిశ్రమ కు చెందిన బస్సు ప్రమాదానికి గురి అయింది. బ్రిడ్జి పై వెలుతున్న బస్సు స్టీరింగ్ రాడ్ దెబ్బతిని అదుపు తప్పి బ్రిడ్జి యొక్క రేలింగ్ కు ఢీకొన్నది. డ్రైవర్ చాకచక్యంతో బస్సును నిలుపగా బస్సు ముందు భాగం బ్రిడ్జి పై ఆకాశంలో వేలాడుతూ ఉండిపోయింది. బస్సులో డ్రైవర్ మాత్రమే ఉండి అతడికి ఎలాంటి గాయాలు కాలేదు. ఇదిలా ఉండగా, అంతకు ముందు అదే బ్రిడ్జి పై ఓ లారీ కారును ఢీ కొనగా, కారు ఓ ప్రక్క భాగం దెబ్బతిన్నది.

## విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో అందరు బాగుండాలి



**కోనరావుపేట, సెప్టెంబర్ 12 (మన వార్తా ప్రతినిధి)** విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలందరు బాగుండాలని శ్రీకృష్ణ యాదవ సంఘ గణేష్ మండపం వద్ద అన్నదాన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా పాల్గొన్నారు. మండలం లోని బావుసాయిపేట గ్రామంలో మాజీ ఎంపిటిసి షేక్ యస్మిన్ ఫాష ఆధ్వర్యంలో శ్రీకృష్ణ యాదవ సంఘం వినాయక మండపంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు భక్తులకు,గ్రామ ప్రజలకు అన్నదాన కార్యక్రమం చేశారు. బావుసాయిపేట గ్రామ ప్రజలతోపాటు మండల ప్రజలకు ఆ విఘ్నేశ్వరుడి అశోస్సులతో అందరు పాడి, పంటలతో సుఖసంతోషాలతో ఉండాలని,ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారంతో మండలాన్ని అన్ని విధాల అబివృద్ధి చేసుకుందామని వారు అన్నారు. వినాయక దేవుడి పండుగ అందరు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ప్రతి గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయక మంటప నిర్వాహకులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని,దీనికి గ్రామాలలో ఉన్న యువకులు సహకరించాలని షేక్ ఫిరోజ్ ఫాష కోరారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘ నాయకులు,యువకులు,భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## డాక్టర్ విజేందర్ రావు పార్థివదేహానికి నివాళి అర్పించిన సీపీఐ జిల్లా కార్యదర్శి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 12 (మన వార్త ప్రతినిధి)**
ప్రముఖ వైద్యులు డాక్టర్ విజేందర్ రావు పార్థివదేహానికి నివాళి అర్పించిన సీపీఐ జిల్లా కార్యదర్శి .ఎస్.కె.సాబీర్ పాషా కొత్తగూడెం.. డాక్టర్ విజేందర్ రావు మృతి బాధాకరంని సీపీఐ జిల్లా కార్యదర్శి. ఎస్.కె. సాబీర్ పాషా అన్నారు. బుధవారం అనారోగ్యంతో ప్రముఖ వైద్యులు డాక్టర్ విజేందర్ రావు మృతి చెందారు. మృతి వార్త తెలుసుకున్న సాబీర్ పాషా వారి స్వగృహంకి చేరుకొని పార్థివదేహం పై పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతికి సంతాపం, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు

## ఏచూరి మృతిపట్ల సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సంతాపం




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 12( మన వార్తా ప్రతినిధి)** కొత్తగూడెం: సిపిఐ (ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి (72) మృతిపట్ల.సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా సంతాపాన్ని ప్రకటించారు. విద్యావేత్తగా ఉన్న ఏచూరి సిపిఎం పార్టీలో చేరి క్రియాశీలంగా నిలిచారని, అనేక ప్రజా, కార్మికోద్యమాలను నాయకత్వం వహించారని, దేశంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారని తెలిపారు. సిపిఎం, అనుబంధ ప్రజా సంఘాల్లో ఎన్నో పదవులు చేపట్టి అంచెలంచెలుగా దేశ నాయకుడిగా ఎదిగాడని అన్నారు. బలమైన రాజకీయ నాయకున్ని దేశం కోల్పోయిందని, ఆయన మరణం కమ్యూనిస్టు ఉద్యమాలకు

## వినాయకునికి ప్రత్యేక పూజలు



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్, 12,(మన వార్త)**
నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి లోని హనుమాన్ ఆలయం వద్ద నిర్వహించిన వినాయక ఉత్సవాలకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మరియు ఎన్ఎంసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథులుగా వినాయకుని ప్రత్యేక పూజలో పాల్గొని ప్రజలందరూ ఆయువు ఆరోగ్యాలతో సుఖసంతోషాలతో, స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ వారిపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సుధాకర్, ప్రదీప్ రెడ్డి, జయపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ, సత్తిరెడ్డి, వెంకటేష్ ,ఎన్.ఎస్.యూ.ఐ నాయకులు నవీన్, రాంచందర్ నాయక్, గోపాల్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో గిరిజన లంబాడి సామాజిక వర్గానికి మంత్రి వర్గంలో స్థానం ఇవ్వాలి




**-లంబాడీల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు నరేష్ నాయక్**

**కోనరావుపేట,సెప్టెంబర్ 12 (మన వార్తా ప్రతినిధి)** రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం లోని నిమ్మపల్లి,గ్రామంలో లంబాడీల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు నరేష్ నాయక్, విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు గడుస్తున్న ఇంతవరకు లంబాడి సామాజిక వర్గానికి మంత్రివర్గంలో స్థానం ఇవ్వకపోవడం చాలా బాధాకరమని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి లంబాడీలు కీలక పాత్ర పోషించారని తెలంగాణ రాష్ట్ర గిరిజన లంబాడి సామాజిక వర్గం తరపున, ప్రభుత్వాన్నికోరుతున్నామని లంబాడి గిరిజనుల మంత్రి వర్గంలో సరైన ప్రాతినిధ్యం లేకపోవడంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నామని రాష్ట్రంలో ఒక ముఖ్యమైన సామాజిక వర్గంగా ఉన్నప్పటికీ, రాష్ట్ర రాజకీయాల్లో ముఖ్యంగా మంత్రి వర్గంలో ఈ వర్గం ప్రాతినిధ్యం లేదని అన్నారు. అనేక దశాబ్దాలుగా గిరిజన లంబాడి వర్గం రాజకీయంగా పక్కనబెట్టబడిందని అయితే ఈ వర్గం తెలంగాణ సాంస్కృతిక సామాజిక క్రమంలో ఎంతో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని ఇప్పుడు ఈ చారిత్రక అన్యాయాన్ని సరిచేసి, ఈ వర్గానికి సరైన స్థానం ఇవ్వడం అత్యవసరమని అన్నారు. గిరిజన సంక్షేమం పట్ల ప్రభుత్వ నిబద్ధత. తెలంగాణ ప్రభుత్వం గిరిజన సంక్షేమం పట్ల ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని చెబుతుంది. కానీ ఈ మాటలను నిజం చేసి చూపించడం కోసం గిరిజన నాయకుడిని మంత్రి వర్గంలో చోటు కల్పించాలని ముఖ్యమంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు సాగర్ నాయక్,తిరుపతి నాయక్,రమేష్ నాయక్, రాందాస్, తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న దేవాలయ ఏ.ఈ.ఓ అధికారిని సన్మానించిన మన వార్త ప్రతినిధులు...



**వేములవాడ సెప్టెంబర్ 12 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )** వేములవాడ ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో విధినిర్వహణలో నూతనంగా వచ్చిన గజ్వేల్లి రమేష్ బాబు అధికారిని ఘనంగా సన్మానించిన మన వార్త ప్రతినిధులు. దక్షిణ కాశీగా పేరు పొందిన శ్రీ రాజరాజేశ్వరుని ఆలయానికి నూతన ఏఈఓ గజ్వెల్లి రమేష్ బాబు వచ్చిన అనతి కాలంలోనే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తీసుకునే చర్యలతో తనదంటూ ముద్ర వేసుకున్నారు. దీనితో స్థానిక ప్రజలు,భక్తులు వారు చేస్తున్నట్టు విధి నిర్వహణను అభినందిస్తున్నారు. అదేవిధంగా మన వార్త రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాపర్ దెబ్బేటి ప్రవీణ్ మరియు జయారపు శ్రీధర్ ఏఈఓ రమేష్ బాబును ఘనంగా సన్మానం చేసి మన వార్త షీల్డ్ ఇవ్వడం జరిగింది. ఆలయంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు ఏర్పడకుండా తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యపై స్పందిస్తున్నానని, అదేవిధంగా రానున్న రోజులలో ఆలయ అభివృద్ధికి తన ఉ ద్యోగరీత్యా తోడ్పడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, భక్తులు, మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలను చైతన్యవంతం చేస్తున్న కిడ్స్ కాన్వెంట్ స్కూల్ విద్యార్థులు



**వేములవాడ సెప్టెంబర్ 12 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)** వేములవాడ: నగర పంచాయతీ వారు ఏర్పాటు చేసిన జాతీయ గీతాలాపన కార్యక్రమంలో భాగంగా కిడ్స్ కాన్వెంట్ హై స్కూల్ విద్యార్థులు ఉదయం 9 గంటలకు తెలంగాణ చౌక్ దగ్గర జాతీయ గీతాలాపన చేస్తూ అందరిలో చైతన్యం తీసుకొస్తూ జాతీయ గీతాలాపన చేయాలని కోరుకున్నారు కొంతమంది జాతీయ గీతాలాపన జరిగినప్పుడు కొందరు ప్రజలు గౌరవించడం లేదని గమనించడం జరిగింది ప్రజలలో చైతన్యం తీసుకురావడానికి కిడ్స్ కాన్వెంట్ స్కూల్ కరస్పాండెంట్ నరాల దేవేందర్ సలహా మేరకు ఈరోజు తెలంగాణ చౌకు జాతీయ గీతాలాపన చేస్తూ ప్రజలందరినీ చైతన్యవంతం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ నరాల దేవేందర్,ప్రిన్సిపాల్ ధరక్షన్ వసూఫియా,టీచర్స్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## చెక్కపల్లి పెద్దమ్మ గుడి లో సీసీ కెమెరాలు ఏర్పాటు



**-నేరాల నియంత్రణలో సీసీ కెమెరా లు కీలక పాత్ర వహిస్తాయి, సీసీ కెమెరాలు ప్రారంభించిన ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి**

**వేములవాడ సెప్టెంబర్ 12 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామంలోని పెద్దమ్మ ఆలయంలో సీసీ కెమెరాలను ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి ప్రారంభించారు. చెక్కపల్లి ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ గుడి లో 7 సీసీ కెమెరా లు ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ప్రతీ గ్రామం లో ముఖ్య స్థలాల వద్ద సీసీ కెమెరా లు ఏర్పాటు చేసుకోవాలని నేరాల నియంత్రణ లో సీసీ కెమెరా లు ప్రముఖ పాత్ర వహిస్తాయి అని, కెమెరా లు ఏర్పాటు చేసి నేర నియంత్రణ లో పోలీస్ శాఖ కి సహకరించాలి అని ప్రజలను కోరారు.. ఈ కార్యక్రమంలో వేములవాడ రూలర్ సీఐ శ్రీనివాస్,ఎస్సై మారుతి,ముదిరాజ్ సంఘం సభ్యులు,గ్రామ పెద్దలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కళాశాల యాజమాన్యాలు విద్యార్థుల అలవాట్లను, నడవడికను గమనించాలి



**-గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాలు నాశనం చేసుకోవద్దు**

**-జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్....**

**వేములవాడ సెప్టెంబర్ 12 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)** గురువారం రోజున వేములవాడ పట్టణ పరిధిలోని స్థానిక ఫంక్షన్ హాల్ లో మహిళల రక్షణ,ఈవ్ టీజింగ్,ర్యాగింగ్, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలపై పాలిటెక్నిక్, డిగ్రీ, జె ఎన్ టి హెచ్ యు కలశాలల విద్యార్థిని విద్యార్థులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై దిశానిర్దేశం చేసిన జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. విద్యా సంవత్సరం ప్రారంభమైందని అన్ని విద్యాసంస్థల్లో యాంటీ ర్యాగింగ్ కమిటీలు ఏర్పాటు చేసి ర్యాగింగ్ మొదటి దశలోనే కట్టడి చేయాలని,కలశాల యాజమాన్యాలు విద్యార్థుల అలవాట్లను, నడవడికను ఎప్పటికప్పుడు గమనించాలని తెలిపినారు. విద్యార్థులు ర్యాగింగ్ చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని,తోటి విద్యార్థులతో అసభ్యంగా ప్రవర్తించడం, వారిని ఇబ్బందులకు గురి చేయడం మంచి విద్యార్థి లక్ష్యం కాదు అని తెలిపినారు. విద్యార్థులు సీనియర్స్, జూనియర్స్ అనేది లేకుండా స్నేహపూర్వకంగా కలిసి మెలిసి విద్యనభ్యసించి ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలని సూచించారు. ర్యాగింగ్ చేయడం నేరమని, ఎవరైనా ర్యాగింగ్‌కు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది హెచ్చరించారు. ర్యాగింగ్ కు పాల్పడే వారి వివరాలను డయల్ 100 కు తెలియజేసి సమాచారం అందించాలన్నారు.

# గణేష్ నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయండి



**-హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య**

**హనుమకొండ సెప్టెంబర్12(మనవార్తప్రతినిధి కోడెపాక(శ్రీకాంత్)**: గణేష్ నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లను సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశించారు.గురువారం గణేష్ నిమజ్జన ప్రదేశాలైన కాజీపేట పరిధిలోని బంధం చెరువు, హనుమకొండ లోని సిద్దేశ్వర గుండం, హసన్పర్తి లోని పెద్ద చెరువులను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడేల తో కలిసి నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ నిమజ్జన ప్రదేశాలలో విద్యుత్తు దీపాలను, బ్యారీకేడింగ్ ను ఏర్పాటు చేయాలని, క్రేన్లు, విగ్రహాల నిమజ్జనానికి సరిపోను తెప్పలను సిద్ధంగా ఉంచాలని, వాహనాల రాకపోకలకు పకడ్బందీగా ఏర్పాట్లను పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అధికారులు సమన్వయంతో నిమజ్జన ప్రాంతాలలో ఏర్పాట్లను పూర్తి చేసి విధులను నిర్వర్తించాలన్నారు. నిమజ్జన ప్రదేశాలలో తగిన బందోబస్తు ను ఏర్పాటు చేయాలన్నారు.

# ఈవీఎం గోదాములను తనిఖీ చేసిన కలెక్టర్



**హనుమకొండ సెప్టెంబర్12(మనవార్తప్రతినిధి కోడెపాక(శ్రీకాంత్)**: వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల( ఈవీఎంల)ను భద్రపరిచిన గోదాములను హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య గురువారం అధికారులు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు లోని ఈవీఎం గోదాములను కలెక్టర్ పరిశీలించారు.ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించిన వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాములను పరిశీలించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రికార్డుల నిర్వహణ, భద్రతా చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ, పోలీస్ బందోబస్తు పటిష్టంగా ఉండాలన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# హసన్‌పర్తి లో గణేష్ నిమజ్జనం ఏర్పాట్లు



**ుపరిశీలించిన కలెక్టర్, సీపీ, కమీషనర్**


హసన్ పర్తి సెప్టెంబర్12(మనవార్తప్రతినిధి కోడెపాక(శ్రీకాంత్): హసన్‌పర్తి మండల కేంద్రంలోని పెద్దచెరువు ఘాట్ వద్ద సోమవారం జరుగబోయే భగవాన్ గణనాదుని నిమజ్జనం ఏర్పాట్లను హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా, వరంగల్ మున్సిపల్ కమీషనర్ లు గురువారం పరిశీలించారు. గణేష్ నిమజ్జనం సమయంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కల్గకుండా అధికారులు తగు జాగ్రత్తలు పాటించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శివకుమార్,కాజిపేట ఏసీపీ తిరుమల్,హసన్ పర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ చేరాలు,తహసీల్దార్ ప్రసాద్, ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నాలుకను ఫైనాయిల్ తో కడిగిన కాంగ్రెసు నాయకులు



**జమ్మికుంట, సెప్టెంబర్ 12( మన వార్త ప్రతినిధి):**
మహిళలను కించపరిచే విధంగా వాక్యాలు చేసిన హుజూరాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని హెచ్చరించిన మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ చేసిన స్వప్న కోటి.పట్టణంలోని కొత్తపల్లి లో కౌశిక్ రెడ్డి నాలుకతో వున్న చిత్రపటాన్ని ఫినాయిల్ తో కడిగారు. టిఆర్ఎస్ పార్టీ నుండి గెలిచిన ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరినందుకు వారికి గాజులు చీరే వేసుకోవాలని కౌశిక్ రెడ్డి మీడియా మాట్లాడిన మాటలను స్వప్నా కోటి తీవ్రంగా ఖండించారు. మహిళలను కించపరుస్తూ మాట్లాడినందుకు అది నోరా మురికి కాల్వనా అని ధ్వజమెత్తారు.. కౌశిక్ రెడ్డి ఎప్పుడు సంచలనం ఉండాలని గతంలో తెలంగాణ గవర్నర్ తమిళసై పై అసభ్య వాక్యాలు మాట్లాడయండి అప్పుడు కేంద్ర మహిళా కమిషనర్ తనకు నోటీసు ఇవ్వడం వెంటనే ఢిల్లీకి వెళ్లి తప్పైందని రాతపూర్వకంగా రాసిచ్చి క్షమాపణ చెప్పడం జరిగిందని గుర్తు చేశారు.మొన్న అసెంబ్లీ సాక్షిగా పంచాయతీ శాఖ మంత్రి సీతక్కను కించపరిచే విధంగా మాట్లాడి అప్పుడు సీతక్క తగిన సమాధానం చెప్పి బుద్ధి చెప్పింది అయినా బుద్ది రాలే, పార్టీలో చేరిన ఎమ్మెల్యేలకు గాజులు చీరే పంపించి కట్టుకోని తిరగండి అని మాట్లాడడం ఎమ్మెల్యేలను కించపరచడం జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గాజులు చీరలు కట్టుకున్న మహిళలంటే అంత చులకన బలహీనమైన చేతగాని వారు అనీ అర్థం మహిళా అంటే ఏంటో నిన్ను కన్న తల్లిని అడుగు నిన్ను కట్టుకున్న నీ భార్యని అడుగు ఆగ్రహం వ్యక్తం చేశారు.వెంటనే మహిళలకు క్షమాపణ చెప్పకపోతే ఈ ప్రాంతం లో తిరుగనివ్వమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పొనగంటి మల్లయ్య, మాజీ సర్పంచ్ జిల్లెల్ల తిరుపతిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ సత్యనారాయణ రెడ్డి,జమ్మికుంట మున్సిపల్ కౌన్సిలర్లు బొంగోని వీరన్న ,మారేపల్లి బిక్షపతి, మేడిపల్లి రవీందర్, ఎలగందుల స్వరూప శ్రీహరి ,పిట్టల శ్వేత రమేష్, శ్రీపతి నరేష్, పొనగంటి సారంగం, పొనగంటి రామ్మూర్తి, గుల్లి పుల్లమ్మ మొగిలి.

# మహిళల గురించి మాట్లాడే అర్హత కౌశిక్ రెడ్డి కి లేదు




**-మహిళలను అవమానిస్తే తీవ్ర పరిణామాలు తప్పవు.**

**హుజూరాబాద్, సెప్టెంబర్ 12( మన వార్త ప్రతినిధి):**
మహిళలను అవమానిస్తే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించిన కాంగ్రెస్ పార్టీ మహిళా నేతలు.పార్టీ మారిన ఎమ్మెల్యేలపై కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు హుజురాబాద్ లో దుమారం చెలరేగాయి.పార్టీ మారిన ఎమ్మెల్యేలు చీర,గాజులు తొడుక్కోవాలని కౌశిక్ రెడ్డి తీవ్ర పదజాలాన్ని వాడగా అంతే ధీటుగా కాంగ్రెస్ పార్టీ మహిళా నేతలు ఘాటుగా కౌంటర్ ఇచ్చారు.హుజురాబాద్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ మహిళా విభాగం నాయకురాలు పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ ఒక ఎమ్మెల్యే స్థాయిలో ఉండి మహిళల్ని చులకనభావంతో చూస్తూ కించపరుస్తున్నాడని,భారతీయ సంస్కృతికి చీర,గాజులు ప్రతీక అని అలాంటి వాటిని చులకన భావంతో చూస్తే ఊరుకోమని హెచ్చరించారు.భార్య,బిడ్డను అడ్డుపెట్టుకొని గెలిచిన కౌశిక్ రెడ్డి మహిళల గురించి మాట్లాడే అర్హత లేదని అన్నారు.రాష్ట్ర గవర్నర్ ను కించపరిచి మహిళాకమిషన్ కు క్షమాపణ చెప్పిన ఇంకా బుద్ధి రాలేదని,మహిళలను అవమానించిన కౌశిక్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.కౌశిక్ రెడ్డి నియోజకవర్గానికి వస్తే చీర,గాజులతో స్వాగతం చెప్పడానికి ఆడబిడ్డలం సిద్ధంగా ఉన్నామని,నీతులు చెప్పే కౌశిక్ రెడ్డి గతంలో కాంగ్రెస్ కు వెన్నుపోటు పొడిచి కేసిఆర్ మోచేతి నీళ్లు తాగలేదా అని ప్రశ్నించారు.పాడు మాటలు మాట్లాడే కౌశిక్ రెడ్డి ఇకపై ఇంటి పేరును పాడి కాకుండా పాడు కౌశిక్ రెడ్డిగా మార్చుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా కౌశిక్ రెడ్డి ఫ్లెక్సీకి చీర,గాజులు వాయినంగా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ పట్టణ అధ్యక్షురాలు పుష్పలత,మండల అధ్యక్షురాలు లావణ్య,జమ్మికుంట మండల అధ్యక్షురాలు పూదరి రేణుక,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు సుశీల,పుల్ల రాధ,బుర్ర రేణుక,మల్లీశ్వరి,సునీత,స్వరూప,తిరుమల,కరీమ మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయ హుండీ లెక్కింపు



**-రూ. 1కోటి,82లక్షల,33 వేల,710 రూపాయిలు..**
**-బంగారం: 150 గ్రాముల 500 మిల్లి గ్రాములు,వెండి: 14 కిలోల,700 గ్రాములు...**

**వేములవాడ, సెప్టెంబర్ 12 (మన వార్త ప్రతినిధి నందు రావు):**రాజన్న ఆలయ హుండీ లెక్కింపు నందు కార్యనిర్వహణాధికారి శ్రీ వినోద్ రెడ్డి, ఏసీ కార్యాలయ పరిశీలకులు సత్యనారాయణ, ఏ ఈ ఓ లు, పర్యవేక్షకులు, ఆలయ సిబ్బంది తో పాటుగా శివరామకృష్ణ భజన మండలి సభ్యులు పాల్గొన్నారు,ఎస్పీఎఫ్ సిబ్బంది భద్రతా ఏర్పాట్లు చూసారు.

# మహమ్మదాబాద్ మండలంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ





**మహబూబ్ నగర్ జిల్లా. మహమ్మదాబాద్ మండలం . సెప్టెంబర్ 12. (మన వార్త ప్రతినిధి )**
మహమ్మదాబాద్ మండలంలోని నంచర్లలో కలెక్టర్ విజయేంద్ర బోయి గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. దీంతో అ ధికారులు ఉరుకులు, పరుగులు పెట్టారు.నంచర్ల పల్లె దవఖానను పరిశీలించారు ఉన్న రికార్డులను పరిశీలించారు. పల్లె దవఖానాలో ఎవరూ లేరు. ముగ్గురు ఆశ వర్కర్లు తప్ప ఎవరూ లేరు. ఆశ వర్కర్లతో మాట్లాడుతూ రోజుకు ఎంత మంది రోగులు వస్తుంటారు అని అడిగి తెలుసుకున్నారు. రిజిస్టర్ లో సంతకాలు ఎందుకు చేయలేదు అని అడిగారు. సీఎస్సీ సెంటర్ ను సందర్శించి ఎంతమంది వస్తారు సీఎస్సీ సెంటర్లో మీరు ఏం చేస్తారని తెలుసుకున్నారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను పరిశీలించారు. భోజనశాలను తనిఖీ చేసి విద్యార్థులతో అన్నము కూరగాయలు మంచిగా చేస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఒక అమ్మాయి జ్వరము తో ఉంటే అమ్మాయిని కలిసి మాట్లాడి అమ్మాయికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువెళ్లాలని చెప్పారు. గురుకుల పాఠశాల ఉపాధ్యాయులకు క్వార్టర్స్ కురుస్తున్నాయని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ తిరుపతయ్య, మండల అభివృద్ధి అధికారి దేవన్న ఎంపీఓ నరేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేఎం. నారాయణ, నంచర్ల గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్యామ్ ఉన్నారు.

# గరుడ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం..



**శంకరపట్నం,సెప్టెంబర్ 12(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలోని ముదిరాజ్ వాడలో గరుడ యూత్ ఆధ్వర్యంలో గురువారం మహా అన్నదానం నిర్వహించారు.ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో అందరూ పాడిపంటలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు.గత 14 సంవత్సరాలుగా గణపతిని కొలువు తీరుస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గరుడ యూత్ ఉత్సవ కమిటీ సభ్యులు,మహిళలు పాల్గొన్నారు.

# ఏచూరి మరణం పార్టీకి తీరని లోటు..




**–సీతారాం ఏచూరి చిత్రపటానికి నివాళి.**

**జమ్మికుంట, సెప్టెంబర్ 12( మన వార్త ప్రతినిధి):** సిపిఎం పార్టీ ఆల్ ఇండియా కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం సిపిఎం పార్టీకి, ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి అన్నారు. జమ్మికుంట గాంధీ చౌరస్తాలో ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వాసుదేవ రెడ్డి మాట్లాడుతూప్రముఖ రాజకీయవేత్త, కమ్యూనిస్టు యోధుడు, సిపిఎం ఆల్ ఇండియా కార్యదర్శి, పేదల పక్షపాతి, చివరి శ్వాస వరకు అసమానతలు లేని సమాజం కోసం కృషి చేసిన ఏచూరి మరణం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగిస్తుందన్నారు.సీతారాం ఏచూరి కుటుంబ సభ్యులకు, ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలిపారు. ఏచూరి చేసిన ప్రజాపోరాటాలు ఎప్పటికీ స్ఫూర్తి దాయకమని అన్నారు. ఆయన మరణం దేశ రాజకీయాలకు, ముఖ్యంగా వామపక్ష, అభ్యుదయ శక్తులకు తీరని లోటని అన్నారు. విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లో అడుగుపెట్టిన ఏచూరి ఐదు దశాబ్దాలుగా జాతీయ రాజకీయాల్లో క్రియాశీలకంగా వ్యవహరించారని అన్నారు. రాజ్యసభ ఎంపీగా, సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యునిగా, జాతీయ ప్రధాన కార్యదర్శిగా మరియు ఆర్థికవేత్తగా, రచయితగా, దేశంలో అందరికీ సుపరిచితుడయ్యారని, ఏచూరి లేని లోటు పూడ్చలేనిదన్నారు. ఒక కమ్యూనిస్టు శిఖరం నేల కూలిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శీలం అశోక్,నాయకులు కొప్పుల శంకర్, చెలుపూరి రాములు, జక్కుల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఛానల్ వీడియో జర్నలిస్టు అంజి ముదిరాజును పరామర్శించిన ఐజేయు నాయకులు



**మహబూబ్ నగర్. సెప్టెంబర్ 12. (మన వార్త ప్రతినిధి ):** అనారోగ్య కారణాలతో పాలమూరు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న టీవీ9 ఛానల్ వీడియో జర్నలిస్టు అంజి ముదిరాజ్ ను హై జే యు జిల్లా అధ్యక్షులు దండు దతేందర్, ఆ సంఘం నాయకులు పేట వెంకటయ్య, శేఖర్ గౌడ్, శ్రీనివాస్ లు కలిసి పరామర్శించారు, ఆయన ఆరోగ్య సమస్యలు అడిగి తెలుసుకున్నారు

## ఫార్మా పేరుతో పేదల భూములు లాక్కోవాలని చూస్తే ఊరుకునేది లేదు

**సెప్టెంబర్ 12. (మన వార్త ప్రతినిధి ):**దుద్యాల మండలం, హకీంపేట్, లగచర్ల, పోలేపల్లి, పులిచర్ల, రోటిబండ తాండ లకు చెందిన 1300 పేద, సన్న గారు చిన్నగా రైతుల భూములను ఫార్మా కంపెనీ పేరుతో ప్రభుత్వ లాక్కోవాలని ప్రయత్నాన్ని వెంటనే ఆపాలని నేడు వ్యవసాయ కార్మిక సంఘం, రైతుల ఆధ్వర్యంలో హకింపేట నుండి పోలేపల్లి ఎల్లమ్మ దేవాలయం వరకు పాదయాత్ర నిర్వహించి దేవాలయం దగ్గర రైతులు మా భూములు మాకే ఉండాలని ఎల్లమ్మ తల్లికి ముడుపులు కట్టినారు.అనంతరం హకింపేట్ గేట్ దగ్గర రైతులు రిలే నిరాహార దీక్షలను వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం వెంకటయ్య, సిఐటియు నాయకులు బుస్స చంద్రయ్య ప్రారంభించడం జరిగింది.

# అన్నపూర్ణ ఆర్యవైశ్య సేవా సంస్థాన్ ఆధ్వర్యంలో ఘనంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు...



**ఇల్లంతకుంట, సెప్టెంబర్12( మన వార్త ప్రతినిధి)** కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంట పట్టణంలో అన్నపూర్ణ ఆర్యవైశ్య సేవా సంస్థాన్ ఇల్లందకుంట వారి ఆధ్వర్యంలో గణపతి నవరాత్రుల ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం రోజున ఉదయం నిత్య పూజ, సరస్వతి పూజ మరియు భవాని భజన మండలి జమ్మికుంట వారిచే లలితా సహస్రనామ పారాయణం నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో అన్నపూర్ణ ఆర్యవైశ్య సేవా సంస్థన్ సభ్యులు మరియు సేవా సభ్యులు, శాశ్వత సభ్యులు, పోషకులు రాజపోషకులు, ఆర్యవైశ్య కుల బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ వ్యవస్థ అన్ని రంగాల్లో పటిష్టంగా పనిచేయాలంటే శారీరక సామర్థ్యం ఎంతో అవసరం...



**మహబూబ్ నగర్. సెప్టెంబర్ 12. (మన వార్త ప్రతినిధి ):** జిల్లా పోలీస్ శిక్షణా కేంద్రం జడ్చర్ల నందు ఎస్ సి పి సి ఎస్ స్పోర్ట్స్ మరియు గేమ్స్ మీట్ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ డి జానకి ఐపీఎస్ ...పలు రకాల ఇండోర్ మరియు ఔట్ డోర్ గేమ్స్ నందు విజేతలుగా నిలిచిన శిక్షణా పోలీసు కానిస్టేబుల్ లకు బహుమతి ప్రదానం చేయడం జరిగింది అనంతరం ఎస్పీ మాట్లాడుతూ.శాంతిభద్రతలను కాపాడుతూ, ప్రజల మాన, ప్రాణ, ఆస్తులకు రక్షణ కల్పిస్తూ, నేరాలు, విధ్వంసాలూ జరగకుండా నిరోధిస్తూ, కాపాడేందుకు రూపొందించిన వ్యవస్థే పోలీస్ వ్యవస్థ. మరి పోలీసింగ్ వ్యవస్థ అన్ని రంగాల్లో పటిష్టంగా పనిచేయాలంటే శారీరక సామర్థ్యం, నైపుణ్యం ఎంతో అవసరం. అందుకు శిక్షణ ఒక్కటే సరిపోదు. క్రీడలు కూడా ఎంతో దోహద పడుతాయి. క్రీడలు పట్టుదలను,శక్తి సామర్థ్యాలను, పోటీ తత్వాన్ని, ఆనందాన్ని పెంచుతాయి. అంతే కాకుండా క్రీడలు మనిషి ఆలోచన విధానాన్ని, సాధించాలనే తపన ను కూడా కలిగిస్తాయి. గెలుపు ఓటమి లను శాసిస్తూ జీవితం గమ్యాలను కూడా నిర్దేశిస్తాయి. క్రీడలు ప్రేక్షకులకు వినోదాన్ని, వారి శారీరక ఆనందాన్ని, ఆరోగ్యానికి కూడా సానుకూల ఫలితాలను ఇస్తాయి. అందుకే విద్యార్థి దశ నుండే క్రీడలను ప్రోత్సహిస్తూ, ప్రతి రంగంలోనూ క్రీడలకు ప్రాధాన్యతను ఇస్తున్నారు. పోలీసులంటే ప్రజలకు ఎంతో నమ్మకం, ధైర్యం, భరోసా ఉంటుంది. అందుకే ప్రతి పోలీసు అన్ని రంగాలలో ప్రతిభ కనబరిచినప్పుడే ఈ సమాజాన్ని సంరక్షించే శక్తి సామర్థ్యాలను పొందుతూ, ప్రజల విశ్వాసాన్ని చూరగొంటాము.

# పట్టణ ఆర్యవైశ్య ఆధ్వర్యంలో శుక్రవారం రోజున కుంకుమార్చన



**వేములవాడ సెప్టెంబర్ 12 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )** పట్టణ ఆర్యవైశ్య ఆధ్వర్యంలో శుక్రవారం రోజున కుంకుమార్చన నిర్వహిస్తున్నామని పట్టణ ఆర్యవైశ్య సంఘం తరఫున మరియు అభ్యుదయ సంఘ తరఫున తెలియజేశారు. రేపు జరగబోయే కుంకుమార్చనకు ఆర్యవైశ్య మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొనాలని తెలియజేశారు. కార్యక్రమం అనంతరం అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహిస్తామని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం కన్వీనర్లు మరియు అభ్యుదయ సంఘాలు పాల్గొనడం జరిగింది.

## పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహిళామణులతో లలితా పారాయణం...





**వేములవాడ సెప్టెంబర్ 12 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )** వేములవాడ పట్టణంలోని పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్టాపించిన వినాయకుని మండపం వద్ద ఉదయం పూట కొబ్బరి నీటితో అభిషేకం మరియు శాకంబరీ అలంకరణ సాయంత్రం వేళ లలితా పారాయణం పట్టణ ఆర్యవైశ్య మహిళా మణులతో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో గెలుపొందిన మహిళలకు సుమంగళి షాపింగ్ మాల్ వారి ఆధ్వర్యంలో పదిమందికి చీరలు బహుమతిగా ఇవ్వటం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం మరియు అభ్యుదయ సంఘాలు పాల్గొనడం జరిగింది.

# జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రిలో పునః ప్రారంభమైన ప్రసవాలు..

# మనవార్త కు స్పందన...




**జమ్మికుంట, సెప్టెంబర్ 12( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రి సూపరెండెంట్ డాక్టర్ పారిపాటి శ్రీకాంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టి ప్రసవాలు గురువారం పునః ప్రారంభించారు.జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు నిలిచిపోయి గర్భిణీ స్త్రీలు నానా అవస్థలు పడుతూ గత్యంతరం లేక ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స పొందుతూ ఇబ్బందులు పడుతున్నారని అధికారులు స్పందించి గైనకాలజిస్ట్ ను ఆసుపత్రిలో అందుబాటులో వుంచి ప్రసవాలు చేయాలని ప్రసవ వేదన పడుతున్న ప్రభుత్వ ఆసుపత్రి అనే శీర్షిక మన వార్త లో వచ్చిన ప్రచురణకు అధికారులు స్పందించి జమ్మికుంట ప్రభుత్వాసుపత్రిలో ఎంతో కాలంగా నిలిచిపోయిన ప్రసవాలు గురువారం పునః ప్రారంభించారు.ఆసుపత్రికి ఇంచార్జి సుపరిండెంట్ గా డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టి ఆరు మాసాలుగా గైనకాలజిస్ట్ లేకపోవడంతో ప్రభుత్వ ఆసుపత్రిలో నిలిచి పోయిన ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రిలో కరీంనగర్ డిసిహెచ్ఎస్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మొదటి కాన్పు కేసు చేశారు. జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతి సోమవారం, గురువారం ప్రసవాలు జరుగుతాయని,పరిసర ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొవలని జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ శ్రీకాంత్ రెడ్డి కోరారు. దీనితోపాటు ఆసుపత్రిలో పిడియాట్రిక్, ఆర్తో అవసరమని మన వార్త ప్రతినిధి తో తెలిపారు.మంత్రులు,అధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తానని,ప్రజలు సైతం సహకరించాలని తెలిపారు. నిలిచి పోయిన ప్రసవాలు పునః ప్రారంభం కావడంతో గర్భిణీ స్త్రీలు సంతోషం వ్యక్తం చేశారు.ఇదే చొరవ నిరంతరం కొనసాగించాలని పలువురు అభిప్రాయ పడుతున్నారు.